మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 203 | మంగళవారం | 27 - 01 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## ఆలూరులో గణతంత్ర దినోత్సవానికి గండి కొట్టిన హౌసింగ్ శాఖ



4లో..



## టెక్నాలజీతో పాలనలో
# విప్లవాత్మక మార్పులు

- 2026ను టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్‌గా తీర్చిదిద్దుతాం
- డేటా ఆధారిత పాలనపై మరింత దృష్టి
- ఏఐతో గ్రీవెన్సుల వేగవంతమైన పరిష్కారం
- క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారం తగ్గింపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మన గళం, అమరావతి : పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. డేటా ఆధారిత పాలనపై మరింత దృష్టి సారిస్తూ 2026వ సంవత్సరాన్ని 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని ఆకాంక్షించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సామర్థ్యం లేని ఉద్యోగులకు సరైన శిక్షణ అందించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఎదురయ్యే అనేక సమస్యలను టెక్నాలజీ సహాయంతో సులభంగా పరిష్కరించవచ్చని

2 లో..





## ఆసియాలో వ్యూహాత్మక
# సమతుల్యతకు బ్రహ్మోస్

- వియత్నాం, ఇండోనేషియా ఆసక్తి
- ఇండోరష్యా భాగస్వామ్యానికి బలం
- భారత రక్షణ ఎగుమతులకు కొత్త దారి
- ఆసియాలో మారుతున్న భద్రతా సమీకరణలు

మన గళం, న్యూఢిల్లీ : ఆసియాలో అత్యంత ప్రభావవంతమైన దాడి ఆయుధంగా బ్రహ్మోస్ నిలుస్తోందని రక్షణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ను కొనుగోలు చేయాలన్న ఆసక్తిని వియత్నాం, ఇండోనేషియా అధికారికంగా వ్యక్తం చేయడం ఆసియా భద్రతా వాతావరణంలో కీలక పరిణామంగా మారింది. ఇండోరష్యా సంయుక్త భాగస్వామ్య ఒప్పందం కింద ఈ ఒప్పందాలకు రష్యా

2 లో..

## భారత ప్రజాస్వామ్య బలానికి
# ప్రతిబింబం



- దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- కర్తవ్యపథ్‌లో అద్భుత పరేడ్
- భద్రతా దళాల శౌర్యానికి ప్రశంస
- ప్రధాని నరేంద్ర మోదీ

మన గళం, న్యూఢిల్లీ : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలను "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక"గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకుంటూ, గణతంత్ర వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత స్పష్టంగా

2 లో..



## లోక్ భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ ఎట్ హోం

- గవర్నర్ ఆధ్వర్యంలో ఆహ్లాదకర కార్యక్రమం
- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హాజరు
- న్యాయవ్యవస్థ, పరిపాలనా పెద్దల పాల్గొనడం
- వివిధ రంగాల ప్రముఖులతో సందడి

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఎట్ హోం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా సాగింది. రాష్ట్ర పరిపాలన, న్యాయవ్యవస్థ, రాజకీయ రంగాల ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఎట్ హోం కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప

2 లో..

## అమరావతిలో తొలిసారి ఎగిరిన
# త్రివర్ణ పతాకం చారిత్రక ఘట్టం

- ప్రజా రాజధానిలో గణతంత్ర వేడుకలు
- ప్రభుత్వ దృష్టి, కార్యాచరణకు గవర్నర్ ప్రసంగం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మన గళం, అమరావతి : ప్రతి గణతంత్ర దినోత్సవం గర్వకారణమే అయినప్పటికీ, ఈ ఏడాది వేడుకలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత ప్రత్యేకంగా నిలిచాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా రాజధాని అమరావతిలో తొలిసారిగా త్రివర్ణ పతాకం ఆవిష్కరించబడటం రాష్ట్ర చరిత్రలో ఓ చారిత్రక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేదికపై గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేసిన

2 లో..



## పాత ఫోన్లతో
# సైబర్ మోసాలు

మన గళం, తిరుపతి : పాత చరవాణుల ద్వారా సైబర్ మోసాలు పెరుగుతున్నాయని పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. తిరుపతి జిల్లా పుత్తూరుకు చెందిన శ్రీనివాసులు ఇటీవల ఎదుర్కొన్న ఘటన ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఆరు నెలల

2 లో..

## జనసేన నాయకుల
# మానవతా దృక్పథం



మన గళం, ఎచ్చెర్ల : ఎచ్చెర్లలో హత్యకు గురైన జనసైనికుడు పుక్కాల రాజశేఖర్ కుటుంబానికి జనసేన నాయకులు మానవతా దృక్పథంతో ముందు కొచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు, జనసేన భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి పంచకర్ల సందీప్ రూ.50 వేలు, ఎచ్చెర్ల

2 లో..

## తిరుపతి భక్తులకు కొత్త అనుభూతి
# త్వరలో కారవాన్ బస్సులు

మన గళం, తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. తిరుపతికి వచ్చే భక్తులకు కొత్త అనుభూతిని అందించే దిశగా కారవాన్ పర్యాటకాన్ని ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు, ఒకరోజు దర్శనంతోనే తిరిగి వెళ్లే భక్తులను రెండు, మూడు రోజుల పాటు తిరుపతి, పరిసర పర్యాటక ప్రాంతాలు సందర్శించేలా





2 లో..

## టెక్నాలజీతో పాలనలో
# విప్లవాత్మక మార్పులు



పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ వినియోగాన్ని పెంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఏఐ ద్వారా వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 రకాల ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రజలకు సేవల అందజేత మరింత సులభతరం అవుతోందని పేర్కొన్నారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రతి శాఖలోనూ టెక్నాలజీ వినియోగాన్ని పెంచి సేవల నాణ్యత మెరుగుపర్చాలని, ప్రజలకు వేగంగా ఫలితాలు అందేలా వ్యవస్థలను పటిష్టం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఆసియాలో వ్యూహాత్మక
# సమతుల్యతకు బ్రహ్మోస్




నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రావాల్సి ఉంది. ఆమోదం లభిస్తే భారత రక్షణ రంగానికి బిలియన్ల డాలర్ల విలువైన ఎగుమతులు సాధ్యమవుతాయని అంచనా. ఇది భారత రక్షణ పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను మరింత పెంచనుంది. దక్షిణ ఆసియా దేశాల దృష్టిలో బ్రహ్మోస్ సముద్రాధారిత దాడి సామర్థ్యంతో పాటు లోతైన దాడి నిరోధక శక్తిని అందించే విశ్వసనీయ ఆయుధంగా మారుతోంది. వేగం, ఖచ్చితత్వం, వేదికలకు అనుగుణంగా వినియోగించుకునే సామర్థ్యం కారణంగా ఈ క్షిపణి ప్రాంతీయ భద్రతా సమతుల్యతలో కీలక పాత్ర పోషించనుంది. భారతదేశానికి ఇది కేవలం నిరోధక ఆయుధంగా మాత్రమే కాకుండా, ప్రపంచ మార్కెట్‌కు అనువైన వ్యూహాత్మక ఆయుధ వ్యవస్థగా బ్రహ్మోస్‌ను నిలబెడుతోంది. ఆసియాలో వ్యూహాత్మక సమతుల్యతను కాపాడే కీలక సాధనంగా బ్రహ్మోస్ ఎదుగుతుండటం, భారత రక్షణ సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

## భారత ప్రజాస్వామ్య
# బలానికి ప్రతిబింబం



ప్రదర్శితమయ్యాయని పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రతిబింబించిందని, దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో ఉన్న అచంచల నిబద్ధతకు ఇది నిదర్శనమని మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. పరేడ్ ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది గణతంత్ర వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి.

# అమరావతిలో తొలిసారి ఎగిరిన త్రివర్ణ పతాకం చారిత్రక ఘట్టం





ప్రసంగం ప్రభుత్వ కార్యాచరణ, భవిష్యత్ దృష్టికి స్పష్టమైన దిశానిర్దేశం చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇటువంటి విశిష్ట సందర్భంలో ప్రభుత్వ అజెండా, అభివృద్ధి దృక్పథాన్ని సమర్థవంతంగా వివరించినందుకు గవర్నర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఘనంగా జరిగిన పరేడ్, ఆకట్టుకునే విధంగా రూపొందించిన శకటాలు రాష్ట్ర ప్రజల సమిష్టి ఆశయాలు, భవిష్యత్ విజన్‌ను ప్రతిబింబించాయని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రతి శకటం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను చాటిచెప్పేలా రూపొందించబడిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఈ గణతంత్ర దినోత్సవం చిరస్మరణీయంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. జై హింద్ అంటూ ఆయన తన సందేశాన్ని ముగించారు.

# లోక్ భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ ఎట్ హోం

ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరై గవర్నర్‌కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మరింత వైభవం చేకూర్చారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన సతీమణి అన్నా కొణిదెల కూడా ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొని అతిథులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. లోక్ భవన్‌లో నిర్వహించిన ఈ ఎట్ హోం కార్యక్రమం గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చిందని పాల్గొన్నవారు తెలిపారు.

# తిరుపతి భక్తులకు కొత్త అనుభూతి త్వరలో కారవాన్ బస్సులు

ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ వినూత్న విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ప్రత్యేక కారవాన్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. తిరుపతికి నానాటికీ పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని, వారికి ఆధునిక సౌకర్యాలతో కూడిన పర్యాటక అనుభూతి అందిస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కారవాన్ పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభించనుంది. కారవాన్ బస్సులను అందుబాటులోకి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలు ట్రావెల్స్ యాజమాన్యాలు ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే మూడు ట్రావెల్స్ సంస్థలు పర్యాటక శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. త్వరలో ఒప్పందాల వివరాలు, ప్యాకేజీలను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కారవాన్‌లలో రెండు కుటుంబాలు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒక్కో బస్సులో 10 నుంచి 15 మంది వరకు సౌకర్యవంతంగా ప్రయాణించేలా ఏర్పాట్లు ఉంటాయి. ఏసీ పడక గదులు, హాలు, వంటగది, మరుగుదొడ్లు, సోఫాలు, టీవీ, మ్యూజిక్ సిస్టం, వైఫై వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. వంటగది సౌకర్యం ఉండటంతో ఉదయం అల్పాహారం నుంచి రాత్రి భోజనం వరకు ఇబ్బందులు లేకుండా భక్తులు ప్రయాణం చేయవచ్చు. కారవాన్ అద్దెలను 24 గంటల కాలపరిమితితో, కిలోమీటర్ల ఆధారంగా వసూలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. కనీస




కిలోమీటర్లు ప్రయాణించాల్సిన నిబంధనను కూడా అమలు చేయనున్నారు. ప్యాకేజీల ధరలు, నిబంధనలపై మార్గదర్శకాలు సిద్ధమైన వెంటనే ఒప్పందాల ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. త్వరలోనే తిరుపతి భక్తులకు కారవాన్ పర్యాటక సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# జనసేన నాయకుల మానవతా దృక్పథం

నియోజకవర్గం పీఓసీ విశ్వక్ సేన్ రూ.50 వేలు చొప్పున మొత్తం రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ చర్యతో జనసేన నాయకుల మానవతా దృక్పథం మరోసారి స్పష్టమైంది. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు సోమవారం ఎచ్చెర్ల ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన శాసనమండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు సమక్షంలో చెక్కులను బాధిత కుటుంబానికి అందజేశారు. పార్టీ తరపున బాధితులకు అండగా నిలవాలన్న సంకల్పంతో ఈ సహాయం అందించినట్లు నేతలు తెలిపారు. హత్యకు గురైన రాజశేఖర్ సతీమణి హరిప్రియ ఇటీవల ఎచ్చెర్ల పర్యటనలో నాగబాబును కలిసి, సంబంధం లేని ఘర్షణలో తన భర్తను కోల్పోయిన బాధను వివరించారు. కుటుంబ పోషణ భారంగా మారిందని మొరపెట్టుకోవడంతో నాగబాబు అప్పటికప్పుడు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా ఉపాధి అవకాశాన్ని కూడా కల్పించారు. ఫిబ్రవరి నెల నుంచి హరిప్రియ ఉద్యోగంలో చేరనున్నట్లు తెలిపారు. జనసైనికుడు కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన పంచకర్ల సందీప్, విశ్వక్ సేన్‌లను నాగబాబు ప్రత్యేకంగా అభినందించారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఇది కేవలం రాజకీయ బాధ్యత మాత్రమే కాక మానవతా కర్తవ్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పాత ఫోన్లతో సైబర్ మోసాలు

క్రితం రిపేర్‌కు ఇచ్చిన పాత ఫోన్ కనిపించకపోవడంతో కొత్త ఫోన్ కొనుగోలు చేసిన ఆయన, తనకు తెలిసిన వ్యక్తి చెన్నై నుంచి ఫోన్ చేసి రూ.5 వేలు కావాలంటూ అడగడంతో నమ్మి ఫోన్‌పే ద్వారా పంపించారు. అదే రోజు ఆ వ్యక్తిని ప్రత్యక్షంగా కలవగా తనకు ఏమీ తెలియదని చెప్పడంతో మోసం జరిగినట్లు గ్రహించారు. ఇంట్లో పనిచేయని పాత ఫోన్లను కొనుగోలు చేస్తామని చెబుతూ కొందరు వీధుల్లో తిరుగుతున్నారని పోలీసులు తెలిపారు. స్టీల్ పాత్రలు, పింగాణీ వస్తువులిచ్చి పాత ఫోన్లు సేకరించి, వాటిని ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారని వివరించారు. ఈ ఫోన్లు చివరకు సైబర్ నేరగాళ్ల చేతికి చేరి, మరమ్మతులు చేసి నకిలీ పేర్లతో సిమ్ కార్డులు తీసుకుని మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. ఫోన్లలోని ఐఎంఈఐ నంబర్ ఆధారంగా నేరాలను గుర్తిస్తుండటంతో, కొన్ని సందర్భాల్లో అసలు నేరస్థులు తప్పించుకుని పాత ఫోన్ యజమానులే జైలుకు వెళ్లే పరిస్థితి వస్తోందని చెప్పారు. పాత ఫోన్లలో బ్యాంకింగ్ యాప్‌లు, చెల్లింపుల వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు ఉంటే వాటి ద్వారా ఆర్థిక మోసాలు, బ్లాక్‌మెయిల్‌కు గురయ్యే ప్రమాదం ఉందని పోలీసులు స్పష్టం చేశారు. సిమ్ కార్డు తీసేయకపోయినా, డేటాను పూర్తిగా తొలగించకపోయినా తీవ్ర ఇబ్బందులు తప్పవని సూచించారు.

పాత చరవాణులను విక్రయించకపోవడమే ఉత్తమమని పోలీసులు సూచించారు. ఒకవేళ తప్పనిసరిగా విక్రయించాల్సి వస్తే, ఎవరికి అమ్మామో వారి వివరాలు, ఐఎంఈఐ నంబర్, విక్రయించిన తేదీని రాసి వారి సంతకం తీసుకోవాలని సూచించారు. అలాగే విక్రయించే ముందు డేటాను బ్యాకప్ తీసుకుని, ఫ్యాక్టరీ రీసెట్ ద్వారా పూర్తిగా తొలగించాలి.

# భారతీయ సేవా రత్న అవార్డు అందుకున్న షేక్ మహబూబ్ వలి

**– ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి**

మన గళం మార్కాపురం జిల్లా : రాజస్థాన్ రాజధాని జైపూర్ నగరంలో లోని రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్ లో యోగదనం సహారా సమితి వారు ఈ అవార్డు ను డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని ప్రదానం చేశారు. ఈ అవార్డు వేడుకల్లో డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని స్పెషల్ గెస్ట్ గా ఇన్విటేషన్ పంపారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి యోగదనం సహారా సమితి ఆఫ్ ఇండియా కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గా కోన సాగుతున్నారు. ఈ అవార్డు షేక్ మహబూబ్ వలి గారి ది 111 వ అవార్డు. వీరు చేస్తున్న సమాజ సేవలను గుర్తించి వీరికి భారత్ సేవ రత్నా అవార్డు ను బహుకరించారు.





ఈ అవార్డును చీఫ్ జస్టిస్ నరేంద్ర కుమార్ జైన్ రాజస్థాన్ మాజీ జడ్జ్ మరియు చీఫ్ జస్టిస్ ఆఫ్ సిక్కిం, అనిల్ కుమార్ జైన్ మరియు మాజీ ఇండియన్ ఎయిర్ఫోర్ గ్రూప్ కెప్టెన్ రమేష్ చంద్ర త్రిపాటి మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరేంద్ర సింగ్ ఈ అవార్డును షేక్ మహబూబ్ వలి గారిని ప్రదానం చేసినారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపిక చేసిన యోగ్దానం సహర సమితి ఆఫ్ ఇండియా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఉత్తమ సర్పంచ్ గా.. మెట్టు లక్ష్మీదేవి

**– వినయం... మంచితనం ఆమె వ్యక్తిత్వం..! – అన్ని రంగాలలో భర్త మెట్టు కు సరిజోడు...!**

మన గళం పెద్దారవీడు : విపక్షాలు సైతం మెచ్చుకునేలా దేవరాజు గట్టు పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి ,అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందగలిగారు. 2021లో ప్రతిపక్ష టీడీపీ సర్పంచిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ చిన్న సమస్యలను కూడా వదలుకుండా అధికారులతో జరిగే పనులైతే స్థానికంగానే చేయించడం.. కాకపోతే అవసరమైతే నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకువెళ్లి పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా, మౌలిక వసతులు పై మెట్టు దంపతులు ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీలో పరిష్కారం కానీ ఏళ్ల నాటి ఎన్నో సమస్యలను పరిష్కరించి శభాష్ అనిపించుకుంటున్నారు. అన్నింటికీ మించి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామ పంచాయతీ నుంచి మార్కాపురం జిల్లాలో ఉత్తమ సర్పంచిగా మెట్టు లక్ష్మీదేవి కి లభించడం అభినందనీయం. పురుషులతో సమానంగా మహిళలు రాజకీయాలలో రాణించగలరని భావించి రాజకీయాలలో మహిళలకు యాభైశాతం రిజర్వేషనన్ను అమలు చేసిన నాయకుల ఆశయాలు సాకారమవుతున్నాయి. అవకాశాన్ని అందిపుచ్చుకొని మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలము దేవరాజు గట్టు పంచాయతీ నుంచి మొదటి మహిళా





సర్పంచ్గా ఎన్నికైన మెట్టు లక్ష్మీదేవి విభిన్నమైన ప్రణాళికతో ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలిపి రిపబ్లిక్ డే సందర్భంగా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు నుంచి జిల్లా ఉత్తమ సర్పంచ్గా అవార్డును అందుకున్నారు. ఉన్నత చదువులు చదివిన సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి వైసిపి బలంగా ఉన్న దేవరాజు గట్టు గ్రామంలో టిడిపి జెండా ఎగరేసింది. తనకి ఓటు వేసిన వారే కాదు.. ఓటు వేయని వారికి కూడా తాను సర్పంచ్ను భావనతో ఎటువంటి వివక్షకు తావులేకుండా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేశారు. మాజీ సర్పంచ్ గా మామ మెట్టు వెంకటేశ్వర రెడ్డి ,టిడిపి మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్న తన భర్త మెట్టు శ్రీనివాసరెడ్డి అనుభవాన్ని కూడగట్టుకొని, రాజకీయాలకతీతంగా నిధుల లభ్యతను అందిపుచ్చుకొని, ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దడంలో విజయం సాధించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒక మహిళగా రాజకీయాలలో పురుషుల కంటే తామేమీ తక్కువ కాదని నిరూపించిన దేవరాజు గట్టు సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# సిపిఐ కార్యాలయం లో 77వ గణతంత్రవ దినోత్సవ వేడుకలు

మన గళం బనగానపల్లె : బనగానపల్లె సిపిఐ కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి ఆవిష్కరించారు . సిపిఐ మండల కార్యదర్శి శివయ్య ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి .

నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్వతంత్ర పోరాటంలో పాల్గొని పూర్తి స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసిందని వారు కొనియాడారు. స్వాతంత్ర ఫలాలు దేశంలో అందరికీ సమానంగా అందేలా చూడాలని అన్నారు. జండా ఆవిష్కరణ అనంతరం సిపిఐ నాయకులతో మండల కార్యదర్శి శివయ్య ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. భారత పౌరులైన మేము భారత రాజ్యాంగ పీఠిక ప్రకటించిన ఆశయాలకు బద్ధులమై ఉంటామని భారతదేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పూనిక వహిస్తామని దేశ ప్రజలందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం ద్వారా సమాన అవకాశాలు పొందేలా కృషి చేస్తామని కులమత భాషాపరమైన విద్వేషాలకు లోను కాకుండా సోదర భావం పెంచుకుని దేశ సమైక్యతకు దోహదం చేస్తామని రాజ్యాంగ పీఠిక



ప్రస్తావించిన లక్ష్యాల సాధనకు పాటుపడతామని చేయించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు శివ, నాగయ్య ,ఖాదర్, సుబ్రహ్మణ్యం ,రవి, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పవన్ ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మతేష్ నాగరాజు, ఇన్సాబ్ నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మదన గోపాలుకు ఉత్తమ సేవా అవార్డు



మన గళం బనగానపల్లె : గణతంత్ర దినోత్సవంలో భాగంగా బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ . మదన గోపాలు కు సోమవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ మైదానంలో 77 వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ సమక్షంలో ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ కానిస్టేబుల్ క్రమశిక్షణ,అంకిత భావం, సమర్ధవంతమైన పర్యవేక్షణకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈయనకు బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, నందివర్గం ఎస్సై భూపాలుడు,సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, నందివర్గం పోలీసులు అభినందనలు తెలిపారు

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న విక్కీ



మన గళం కోవెలకుంట్ల :నంద్యాలలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, కోవెలకుంట్లలో విక్కీ ఫౌండేషన్ (వ్యవస్థాపకులు విక్కీ గోపిరెడ్డి) ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విక్కీ మాట్లాడుతూ ఈ అవార్డు

నాకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను,

ఇలాగే మీ అందరి ప్రేమ, అభిమానం నాపై కొనసాగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. అవార్డు గ్రహీత విక్కీని కోవెలకుంట్ల పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలు అభినందించడం జరిగింది.

## బీజేపీ కార్యాలయం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మనగళం, బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు మాజీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవం కార్యక్రమాన్నీ మాజీ సైనికులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(ఆలూరు మనగళం): ఆలూరు మండల కేంద్రంలో ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లెకల్ వెంకటేష్ మాట్లాడుతూ ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గణతంత్ర దినోత్సవం వేడుకల్లో నేను భాగస్తులైనందుకు నాకు సంతోషంగా ఉందని తెలిపారు. దేశము రాష్ట్రము అభివృద్ధి పదంపై నడుస్తూ ప్రజలకు కోటి ప్రభుత్వం మరింత అభివృద్ధిని చేరుచేసే విధంగా పాలన అందిస్తుందని నేను నమ్ముతూ మార్కెట్ యాడ్ కూడా అభివృద్ధి పథంలో నడుపుతానని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం సహకారం తీసుకొని, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఆలూరు మార్కెట్ యార్డ్ ఆవరణంలో నూతన కాంప్లెక్స్ లు నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ సునీత, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు బండారు మారుతి, జనసేన పార్టీ వీర మహిళ బోయ సరోజ, మరియు మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆదోని జిల్లా సాధనలో బుడగ జంగాలీలు

**- సంప్రదాయ వాయిద్యాలతో నిరసన**




(ఆలూరు మనగళం): ఆదోని జిల్లా సాధనకు మేము సైతం అంటూ చెందిన బుడగ జంగాల సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం ఆలూరు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 46వ రోజు రిలే దీక్షల్లో పాల్గొన్నారు. సాంప్రదాయ వాయిద్యాలతో ఆదోని ను జిల్లాగా చేయాలని పద్యాలు, బుర్రకథల రూపంలో ప్రభుత్వాన్ని వేడుకున్నారు. వెనుకబడిన ఆలూ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని బుడగ జంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సిరివటి మహేంద్ర కుటుంబ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో కుమార్, చిన్న రంగన్న, చిన్న ఈరన్న, మహేష్, పెద్ద ఈరన్న, కషన్న, మోషమ్మ, మల్లేష్, నాగప్ప, మోతి, బద్రి, మారెప్ప, మోతిగజలప్ప కూర్చున్నారు.

దీక్షలకు జెఏసి నాయకులు కత్తి రామాంజినేయులు, భూపేష్, ఎల్లప్ప, చంద్రకాంత్ రెడ్డి, చాపల గోపాల్,పూల రామాంజనేయులు, మాజీ సైనికులు మహేష్, వేమిరెడ్డి ప్రకటించారు. ఆదోని జిల్లా చేసే వరకు పోరాటం ఆగదన్నారు.

# దేవనకొండలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

**- ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి.**





(ఆలూరు మనగళం): ఆలూరు నియోజకవర్గం, దేవనకొండ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూరిభాయ్ గాంధీ బాలికల పాఠశాలలో జరిగిన జరిగిన 77వ గణతంత్ర వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని అక్కడ మధ్యాహ్న భోజనం పతకం లో భాగంగా వంటను పరిశీలించి రుచి చూడడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ప్రిన్సిపాల్ కు తెలియజేసారు అదే విధంగా పాఠశాలకు మంజూరు చేసిన అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి పనులు వేగవంతంగా జరిగే విధంగా చూడాలని అధికారులను జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నజీర్ అహమ్మద్ మరియు విద్య కమిటీ చేర్మెన్ షేక్షావలి మరియు కస్తూరిభాయ్ గాంధీ ప్రిన్సిపాల్ సునీత విద్య కమిటీ చేర్మెన్ బాలు ఉపాధ్యాయ ఉపాధ్యనీయులు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చేర్మెన్ మల్లెపల్లి రంగుడు, సహకార సొసైటీ చేర్మెన్ రాజశేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప, అలారుదిన్నె మల్లయ్య, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, గిడ్డయ్య గౌడ్, బండిగింజల రంగన్న, ఆకుల వీరేష్, వెంకటస్వామి గౌడ్, రాజగోపాల్ గౌడ్, రాజసాహెబ్, కాకర్ల శాంత కుమార్, సొసైటీ డైరెక్టర్ ఎన్.శ్రీరాములు, వెలమకూరు భాస్కర్, సురేంద్ర గౌడ్, బాటమీద రాజు, గుడిమిరాళ్ల కౌలుట్ల మరియు కార్యకర్తలు పాత్రికేయ మిత్రులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థి విద్యార్థినీయులు పాల్గొన్నారు.



# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్న, ఎక్సైజ్ సీఐ లలితా దేవి

(ఆలూరు మనగళం): ఆలూరు నియోజకవర్గం ప్రోహిబిషన్ అండ్ ఎక్స్చేంజ్ శాఖ లో పని చేస్తున్నటువంటి సీఐ లలితాదేవి, 77వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మరియు జిల్లా కలెక్టర్ సిరి చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆలూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్స్చేంజ్ శాఖలో క్రమశిక్షణ, అంకిత భావం మరియు సమర్థవంతమైన పర్యవేక్షణతో క్రైమ్ కేసులు నియంత్రించినందుకు గుర్తింపుగా ఈ ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని సీఐ లలితాదేవి కు అందిస్తూ, వారి సిబ్బందికి అభినందనలు తెలియజేసారు. సందర్బంగా సీఐ లలితాదేవి మాట్లాడుతూ ఆలూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్స్చేంజ్ శాఖ లో ఉత్తమ సేవలు అందించడానికి, నాకు సహకరించిన మా ఎక్సేంజ్ ఎస్సై లు షరీఫ్, నవీన్, మరియు సిబ్బంది సోమేష్, విజయ్ కుమార్ కు ధన్యవాదములు తెలిపారు.



# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




నందవరం జనవరి 26 మనగళం న్యూస్ : నందవరం మండలంలోని 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ దేశాయ్ మాధవరావు సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపాల్ మండల టిడిపి అధ్యక్షులు కాసింవలి మాట్లాడుతూ రెండు శతాబ్దాలకు పైగా బ్రిటీష్‌వారి చెరలో మగ్గిన మనకు ఎందరో మహానుభావుల త్యాగఫలంతో ఆగస్టు 15,1947న స్వాతంత్ర్యం సిద్ధించింది. బ్రిటీషు వారు అందించిన చట్టంను పక్కనపెట్టి సొంతంగా భారత్‌కు ప్రత్యేక రాజ్యాంగం తీసుకొచ్చారు.అదే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం స్వేచ్ఛను సాధించిన భారతావని స్వీయ నిర్ణయాలకు సిద్ధం చేసుకున్న రాజ్యాంగాన్ని అమలుచేసి సర్వసత్తాక, సార్వభౌమ రాజ్యంగా మారిన రోజే ఈ గణతంత్ర దినోత్సవం.ఆ త్యాగదనుల ఆశయసాధనకు కృషి చేద్దామని ప్రమాణం చేద్దాం.

1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం.

రాజ్యాంగ గొప్పతనం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఇది కేవలం ఒక పుస్తకం కాదు.. కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం.

మన బాధ్యత: గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు.. బాధ్యతలు కూడా! దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. నేటి యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తూ, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి. దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులకు, దేశానికి వెన్నెముకైన రైతులకు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా మనం సెల్యూట్ చేద్దాం. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

## భారత్ యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందం అమల్లోకి..

ముంబై 26 జనవరి , మనగళం : భారత్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జనవరి 27 నుంచి అమల్లోకి రానుంది. ఈ ఒప్పందం అమలుతో యూరప్ నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే లగ్జరీ కార్లపై విధించే కస్టమ్స్ పన్ను భారీగా తగ్గనుంది. ఇప్పటివరకు లగ్జరీ కార్లపై 110 శాతం వరకు ఉన్న దిగుమతి సుంకాన్ని ఇకపై 40 శాతానికి తగ్గించనున్నారు. దీని వల్ల మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడి వంటి ప్రీమియం కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ పన్ను తగ్గింపు ఏడాదికి గరిష్టంగా 2 లక్షల వాహనాలకు మాత్రమే పరిమితం కానుంది. అలాగే ఎలక్ట్రిక్ కార్లపై తొలి 5 ఏళ్ల పాటు ఈ సడలింపు వర్తించదని ఒప్పందంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మార్పుల వల్ల భారతీయ వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి లగ్జరీ కార్లు మరింత అందుబాటులోకి రానున్నాయి. అదే సమయంలో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పెట్టుబడులు భారత్ వైపు మళ్లే అవకాశాలు పెరుగుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆలూరులో గణతంత్ర దినోత్సవానికి గండి కొట్టిన హౌసింగ్ శాఖ

**- కాల్ చేస్తేకూడ ఎత్తలేని పరిస్థితిలో హౌసింగ్ డి.ఈ. - ఇంచార్జి ఏ.ఈ ను వివరణ కోరగా, అంతా డి.ఈ విజయ్ కుమార్ అన్నారు.**





(ఆలూరు మనగళం): ఆలూరు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, డి.ఈ విజయ్ కుమార్ పై పట్టణ పౌరులు మండిపడ్డారు. దేశం మొత్తం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటుంటే, మన ఆలూరు గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో మాత్రం భారత దేశ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, మన ఆచారాలకు విరుద్ధంగా గణతంత్ర దినోత్సవం వేడుకలలో త్రివర్ణ పథకాన్ని ఎగరవేయలేని దౌర్భాగ్యంలో ఉందని స్థానికులు మండిపడ్డారు. హౌసింగ్ డి.ఈ, ఏ.ఈ మరియు సిబ్బంది మాత్రం గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించకుండా త్రివర్ణ పథకాన్ని అవమానించారు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకొని వివరణ కొరకు కార్యాలయానికి వెళ్తే డి.ఈ విజయ్ కుమార్ అక్కడ లేకపోవడం గమనర్హం, అంతే కాకుండా ఆలూరు గృహ నిర్మాణ సంస్థ, ఇన్చార్జి ఏ.ఈ నాగరాజు ను కూడ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హౌసింగ్ కార్యాలయ ఆవరణంలో జెండా ఆవిష్కరణ చేయపోవడానికి కారణాలు గురించి వివరణ కోరగా, డి.ఈ విజయ్ కుమార్ మాకు ఎటువంటి ఆదేశాలు గాని, సూచనలు గాని ఇవ్వలేదు. ఆయన కూడా కాల్ చేస్తే రిసీవ్డ్ చేయడం లేదు, అందుబాటులో లేరని, ఏ.ఈ నాగరాజు విధంగా సమాధానం ఇచ్చారు. అంతేకాకుండా గణతంత్ర వేడుకలు నిర్వహించాలంటే కార్యాలయం ముందు సరైన స్థలం లేదని సాకులు చెప్పారు. ఒక బాధ్యత గల హోదాలో ఉంటూ, ప్రభుత్వం ఇస్తున్న జీతభత్యాలు తీసుకుంటూ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించకపోవడం సిగ్గుచేటని స్థానిక ప్రజలు మరియు ఇతర కార్యాలయాల అధికారులు ఆరోపిస్తున్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## చరిత్ర హెచ్చరిక హోలోకాస్ట్ మనకు చెప్పే మానవత్వ పాఠం

ప్రపంచ చరిత్రలో మానవత్వం తలదించుకునే అత్యంత విషాద ఘట్టాల్లో హోలోకాస్ట్ ఒకటి. కోట్లాది మంది నిర్దోషులు కేవలం వారి మతం, జాతి, ఆలోచనల కారణంగా హింసకు గురై ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన ఇది. హోలోకాస్ట్‌ను ఒక చరిత్ర సంఘటనగా మాత్రమే చూడడం అత్యంత ప్రమాదకరం. అది మనుషుల మనస్తత్వం ఎలా ద్వేషంతో విషపూరితమవుతుందో, అధికారానికి మానవత్వం తోడుకాకపోతే సమాజం ఎంతటి విధ్వంసానికి దారి తీస్తుందో చూపిన ఘోర హెచ్చరిక.

ద్వేషం అనేది ఒక్కసారిగా పుట్టదు. అది మాటల రూపంలో మొదలై, ఆలోచనలుగా మారి, చివరికి చట్టాలుగా, చర్యలుగా రూపాంతరం చెందుతుంది. హోలోకాస్ట్‌కు ముందు కూడా వివక్ష చిన్నచిన్న నిర్ణయాలుగా మొదలైంది. ఒక వర్గాన్ని తక్కువగా చూడడం, మరో వర్గాన్ని శత్రువులుగా చిత్రీకరించడం, ప్రజలను భయంతో జీవించేటట్లు చేయడం ఇవన్నీ కలిసి మానవ వినాశనానికి బాట వేసాయి. ఈ ప్రక్రియలో భయపడిన సమాజం మౌనంగా ఉండిపోయింది. అదే మౌనం కోట్లాది ప్రాణాలకు శిక్షగా మారింది.

హోలోకాస్ట్ మనకు మానవ హక్కుల విలువను గట్టిగా గుర్తుచేస్తుంది. జీవించే హక్కు, గౌరవంతో బతికే హక్కు, అభిప్రాయం చెప్పే హక్కు ఇవన్నీ ఎవరి దయాధర్మాలు కావు. కానీ ఒక సమాజం ఈ హక్కులను కాపాడడంలో విఫలమైతే, ప్రజాస్వామ్యం పేరుకే మిగిలిపోతుంది. హోలోకాస్ట్ తర్వాతే ప్రపంచం మానవ హక్కుల గురించి గట్టిగా మాట్లాడటం ప్రారంభించింది. కానీ చరిత్ర చూపించిన సత్యం ఒక్కటే హక్కులు మాటల్లో కాదు, ఆచరణలో ఉండాలి.

ఈ ఘోర ఘటనలో అత్యంత బాధాకరం మౌనం. అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోవడం కూడా ఒక నేరమేనని హోలోకాస్ట్ చెబుతుంది. అప్పటి కాలంలో చాలామంది "ఇది మన సమస్య కాదు" అని అనుకున్నారు. కానీ చివరికి ఆ మంట అందరినీ తాకింది. ఈరోజు కూడా సమాజంలో వివక్ష, ద్వేషం, హింస కనిపించినప్పుడు మౌనం వహిస్తే, చరిత్ర మళ్లీ అదే దారిలో నడుస్తుంది. అందుకే ప్రశ్నించడం, ఎదురు నిలవడం ప్రతి పౌరుడి బాధ్యత.

భవిష్యత్తును కాపాడాలంటే గతాన్ని మర్చిపోవద్దు. హోలోకాస్ట్ స్మరణ దినం కేవలం పుష్పాంజలి కాదు; అది ఒక ప్రతిజ్ఞ. మతం, కులం, భాష, ఆలోచనల ఆధారంగా ఎవరినీ శత్రువులుగా మార్చకూడదన్న ప్రతిజ్ఞ. ద్వేష రాజకీయాలకు తావివ్వకూడదన్న సంకల్పం. విద్య, చర్చ, అవగాహన ద్వారానే సమాజాన్ని రక్షించగలమన్న నమ్మకం.

చరిత్ర పునరావృతం కావాలంటే దానికి కారణం మనమే. హోలోకాస్ట్ మనకు ఇచ్చిన అత్యంత పెద్ద పాఠం ఇదే మానవత్వాన్ని కాపాడటం ఒక ఎంపిక కాదు, అది బాధ్యత. ఈ బాధ్యతను ప్రతి తరం మోసుకోవాల్సిందే. అప్పుడే హోలోకాస్ట్ స్మరణకు నిజమైన అర్థం ఉంటుంది. ఈరోజు ప్రపంచాన్ని చూస్తే, హోలోకాస్ట్ పాఠాలు ఇంకా పూర్తిగా నేర్చుకోలేదన్న భావన కలుగుతుంది. మతం, జాతి, భాష, ఆలోచనల పేరుతో విభజనలు పెరుగుతున్నాయి. ద్వేష ప్రసంగాలు సాధారణంగా మారుతున్నాయి. తప్పుడు సమాచారంతో ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హోలోకాస్ట్ స్మరణ దినం మరింత ప్రాసంగికంగా మారుతుంది. ఇది కేవలం గతాన్ని గుర్తుచేసే రోజు కాదు; వర్తమానాన్ని ప్రశ్నించే రోజు.

భవిష్యత్తును సురక్షితంగా ఉంచాలంటే చరిత్రను మర్చిపోవద్దు. హోలోకాస్ట్ స్మరణ అనేది ఒక ఆచారం కాదు, అది ఒక ప్రతిజ్ఞ. "ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకూడదు" అన్న సంకల్పం. సమాజంలో ద్వేషం కనిపించినప్పుడు ఎదురు నిలవాలన్న ధైర్యం. బలహీనుల పక్షాన నిలబడాలన్న బాధ్యత. ఈ బాధ్యత ప్రభుత్వాలకే కాదు, ప్రతి పౌరుడికీ ఉంది.

విద్య, అవగాహన, చర్చ ఇవే హోలోకాస్ట్ లాంటి విషాదాలు మళ్లీ జరగకుండా అడ్డుకునే మార్గాలు. పిల్లలకు చరిత్రను కేవలం తేదీలు, సంఘటనలుగా కాకుండా, మానవ విలువల కోణంలో బోధించాలి. అప్పుడే వారు ద్వేషాన్ని గుర్తించి తిరస్కరించే శక్తిని పెంపొందించుకుంటారు. ఒక తరం నేర్చుకోకపోతే, మరో తరం అదే తప్పును తిరిగి చేస్తుంది.

హోలోకాస్ట్ మనకు ఇచ్చిన అత్యంత పెద్ద పాఠం ఇదే మానవత్వం సహజంగా నిలబడదు, దాన్ని కాపాడుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే అది క్షణాల్లోనే కూలిపోతుంది. కాబట్టి ఈ స్మరణ దినం మనందరినీ ఒక ప్రశ్న అడుగుతుంది మనం మౌనంగా నిలబడతామా, లేక మానవత్వం కోసం నిలబడతామా? ఈ ప్రశ్నకు ఇచ్చే సమాధానమే రేపటి ప్రపంచాన్ని నిర్ణయిస్తుంది.

## కొక్కోలో మొదటి స్థానం సాధించిన తాతిని విజయ హాసిని..




మహబూబ్నగర్ జనవరి 26 మనగలం న్యూస్ : మహబూబ్నగర్ కేశవరెడ్డి స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న తాతిని విజయ్ హాసిని కొక్కులో మొదటి స్థానం సంపాదించడం మన స్కూల్కు ఎంతో గౌరవ కారణమని స్కూల్ హెచ్ఎం గారు తెలియజేశారు విద్యార్థులు ఆటల్లోనే మాత్రం కాదు చదువులో కూడా ప్రతిభ కనపరచాలని ప్రతి ఒక్క విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులు పేరును మరియు ఉపాధ్యాయులు పేరును నిలబెట్టాలని తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– సొసైటీ సింగిల్ విండో డైరెక్టర్ హత్తిబెళగల్ వలి.**



(ఆలూరు మనగళం): ఆలూరు మండల కేంద్రంలో ఆలూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ బెవిని ఈరన్న ఆధ్వర్యంలో మరియు సొసైటీ సింగిల్ విండో డైరెక్టర్ హత్తిబెళగల్ వలి సమక్షంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు త్రివర్ణ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ బెవిని ఈరన్న, డైరెక్టర్ హత్తిబెళగల్ వలి, సునంద మరియు సొసైటీ బ్యాంకు సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, జనసేన వీరమహిళా బోయ సరోజ**






(ఆలూరు మనగళం): ఆలూరు పట్టణంలో మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్ మరియు జనసేన వీర మహిళ, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయ సరోజ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన వీర మహిళ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయ సరోజ మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సమీక్షా సమావేశానికి రావడం ఇదే మొదటిసారి అన్నారు. ఆలూరు మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో భాగంగా నేను డైరెక్టర్ గా మమేకమవడం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఆలూరు మార్కెట్ యార్డ్ అభివృద్ధి చేయడంలో భాగంగా నేను నా వంతు కృషి చేస్తానని అలాగే సలహాలు సూచనలు మేరకు పని చేస్తానని మార్కెట్ యార్డులో కాంప్లెక్స్ గదిలో నిర్మాణానికి జనసేన పార్టీ తరపునుండి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పిల్లేకల్ వెంకటేష్, సెక్రటరీ సునీత, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మరియు సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోక కల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు





మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (26.01.2026) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది.



ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

## ఆధార్ కార్డ్ యూజర్లకు బిగ్ అలర్ట్..




హైదరాబాద్, 26 జనవరి 2026 ,మనగళం : ఆధార్ కార్డు వినియోగదారులకు యూఐడీఏఐ కీలక గుడ్ న్యూస్ ఇచ్చింది. ఆధార్ సేవలను మరింత సులభంగా, సురక్షితంగా మార్చేందుకు కొత్త ఆధార్ యాప్‌ను జనవరి 28 నుంచి అందుబాటులోకి తీసుకురానుంది. ఈ యాప్ వచ్చిన తర్వాత భౌతిక ఆధార్ కార్డు జేబులో పెట్టుకుని తిరగాల్సిన అవసరం ఉండదు. పేపర్ లెస్ విధానంలోనే ఆధార్ ధృవీకరణ పూర్తిచేసుకునే అవకాశం లభిస్తుంది. ఇప్పటివరకు హోటల్‌లో గది తీసుకోవడం, బ్యాంక్ పనులు, సిమ్ తీసుకోవడం వంటి సందర్భాల్లో ఆధార్ జిరాక్స్ ఇవ్వాల్సి వచ్చేది. దీంతో వ్యక్తిగత వివరాలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉండేది. కొత్త యాప్ ద్వారా అవసరమైన వివరాలను మాత్రమే డిజిటల్‌గా షేర్ చేయవచ్చు. పూర్తి ఆధార్ సమాచారం బయటకు వెళ్లకుండా భద్రత మరింత పెరుగుతుంది.

ఈ యాప్‌లో బయోమెట్రిక్ లాక్ సౌకర్యం ఉండడంతో అనుమతి లేకుండా ఎవరు కూడా మీ వివరాలను ఉపయోగించలేరు. ఇంటర్నెట్ లేకున్నా కూడా ఆధార్ వివరాలను చూడగలిగే అవకాశం ఉంటుంది. కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను ఒకేచోట భద్రపరుచుకునే సౌకర్యం కూడా ఇందులో ఉంటుంది.

కొత్త యాప్ వల్ల జిరాక్స్ అవసరం పూర్తిగా తగ్గిపోతుంది. పర్సులో కార్డు పెట్టుకుని తిరగాల్సిన అవసరం ఉండదు. అవసరమైన చోట మాత్రమే అవసరమైన సమాచారం షేర్ చేయవచ్చు. వ్యక్తిగత గోప్యతకు పూర్తి భద్రత లభిస్తుంది.

యూఐడీఏఐ గతంలో ట్రయల్ వెర్షన్‌ను విడుదల చేయగా, ఇప్పుడు పూర్తి స్థాయి వెర్షన్‌ను జనవరి 28న అధికారికంగా ప్రారంభిస్తోంది. మరిన్ని కొత్త ఫీచర్లతో ఈ యాప్ ఆధార్ వినియోగాన్ని పూర్తిగా డిజిటల్ దిశగా మార్చనుంది.

## జనవరి 29న రెడ్మీ టర్బో 5 సిరీస్ ఆవిష్కరణ..



హైదరాబాద్ 26 జనవరి 2026 ,మనగళం : షియోమీ సంస్థ తన కొత్త రెడ్మీ టర్బో 5 సిరీస్‌ను జనవరి 29న చైనా మార్కెట్లో అధికారికంగా ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో ప్రధాన ఆకర్షణగా రెడ్మీ టర్బో 5 మ్యాక్స్ మోడల్ విడుదల కానుంది. అత్యాధునిక డైమెన్సిటీ 9500ఎస్ ప్రాసెసర్‌తో విడుదలవుతున్న తొలి మొబైల్ ఇదే కావడం విశేషం.

ఈ ఫోన్‌లో 9000ఎంఏహెచ్ సామర్థ్యంతో భారీ బ్యాటరీని అందించనుండగా, వేగవంతమైన 100వాట్ల ఛార్జింగ్ సదుపాయంతో పాటు 27వాట్ల రివర్స్ ఛార్జింగ్‌కు కూడా మద్దతు ఉంటుంది. దీని వల్ల తక్కువ సమయంలోనే బ్యాటరీ పూర్తిగా ఛార్జ్ అవుతుందని కంపెనీ చెబుతోంది.

స్టైలిష్ రూపకల్పనతో ఆకట్టుకునే ఈ మొబైల్ సముద్ర గాలుల నీలం రంగు ఎంపికలో అందుబాటులోకి రానుంది. స్లీక్ డిజైన్, శక్తివంతమైన పనితీరు, దీర్ఘకాలిక బ్యాటరీ సామర్థ్యంతో యువతతో పాటు టెక్నాలజీ ప్రేమికులను ఆకర్షించనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ సిరీస్ విడుదలతో మొబైల్ రంగంలో మరోసారి పోటీ మరింత పెరిగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నలభై దాటితే ఉద్యోగానికి ముప్పేనా..!

హైదరాబాద్ 26 జనవరి ,మనగళం :సాధారణంగా నలభై ఏళ్లు అంటే ఉద్యోగ జీవితంలో స్థిరత్వం వస్తుంది, కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి, భవిష్యత్తు కోసం పొదుపు మొదలవుతుంది. కానీ ప్రస్తుతం సంస్థలలో జరుగుతున్న ఉద్యోగ కోతల కారణంగా ఇదే వయసు అత్యంత ప్రమాదకర దశగా మారుతోంది. ఒకప్పుడు 58 లేదా 60 ఏళ్ల వరకు ఉద్యోగ భద్రత ఉండేది. ఇప్పుడు ఖర్చు తగ్గింపు పేరుతో అనుభవం ఉన్న ఉద్యోగులను తొలగిస్తూ, తక్కువ జీతాలకు యువతను నియమించుకుంటున్నారు.

సంస్థలు పనుల పునర్వ్యవస్థీకరణ పేరిట ఎక్కువ జీతం తీసుకునే సీనియర్ ఉద్యోగులను భారంగా భావిస్తున్నాయి. 20 ఏళ్లకు పైగా సేవ చేసిన ఉద్యోగులు కూడా ఒక్క ఫోన్ కాల్‌తో ఉద్యోగం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది కేవలం ఉద్యోగం పోవడం మాత్రమే కాదు, కుటుంబ ఆర్థిక స్థిరత్వం పూర్తిగా కుదేలవడం అని బాధితులు వాపోతున్నారు.

## ఈ బైక్ ధర కేవలం 74 వేలే.. మైలేజీ 70..




హైదరాబాద్ 26 జనవరి 2026 మనగళం : తక్కువ ధరలో మంచి మైలేజీ ఇచ్చే వాహనం కావాలనుకునే వారికి ఇది బెస్ట్ ఎంపికగా మారింది. ఎన్నో ఏళ్లుగా ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటూ మార్కెట్‌లో దూసుకుపోతున్న ఈ బైక్ తాజాగా కూడా భారీ అమ్మకాలతో సంచలనం సృష్టిస్తోంది. రోజూ వేలాది మంది ఈ వాహనాన్ని కొనుగోలు చేస్తుండటమే దీని క్రేజ్‌కు నిదర్శనం. ఈ బైక్ ప్రారంభ ధర కేవలం 74 వేల మాత్రమే. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అన్ని వర్గాల ప్రజలకు ఇది అందుబాటులో ఉంది. తక్కువ ధర, తక్కువ నిర్వహణ ఖర్చులు, ఎక్కువ మైలేజీ కారణంగా కుటుంబ అవసరాలకు అనువైన వాహనంగా గుర్తింపు పొందింది. ఇందులో శక్తివంతమైన ఇంజిన్ ఉండటంతో రోజువారీ ప్రయాణాలకు సరిపడా వేగం, స్థిరత్వం లభిస్తుంది. ట్రాఫిక్‌లో వాహనం ఆగినప్పుడు ఇంధనం ఆదా అయ్యే విధానం ఉండటం మరో ప్రత్యేకత. అవసరమైనప్పుడు వెంటనే ఇంజిన్ మళ్లీ ఆన్ అయ్యే సౌకర్యం ఉండటంతో ఇంధన వినియోగం తగ్గుతుంది. లీటరుకు దాదాపు 70 మైలేజీ ఇస్తుందని కంపెనీ ప్రకటించింది. దాదాపు 10 లీటర్ల ఇంధన సామర్థ్యం ఉన్న ట్యాంక్‌తో ఒకసారి పూర్తిగా నింపితే సుమారు 700 దూరం ప్రయాణించే అవకాశం ఉంది. దీంతో రోజువారీ ప్రయాణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. సాధారణ మీటర్, భద్రతకు ఉపయోగపడే స్టాండ్ భద్రతా వ్యవస్థ, గట్టి టైర్లు, బలమైన సస్పెన్షన్ వంటి సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. కొంతమంది వినియోగదారుల కోసం ఆధునిక డిస్‌ప్లే, వెలుతురు ఎక్కువగా ఇచ్చే హెడ్ లైట్, మొబైల్‌కు అనుసంధానం చేసే సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా చూస్తే తక్కువ ధరలో ఎక్కువ మైలేజీ, నమ్మకమైన పనితీరు, దీర్ఘకాలిక వినియోగం కోరుకునే వారికి ఈ బైక్ ఉత్తమ ఎంపికగా నిలుస్తోంది.

## నెలనెలా 1400 ఆదా చేస్తే 25 లక్షలు..




హైదరాబాద్ 26 జనవరి ,మనగళం : భవిష్యత్తును భద్రంగా నిర్మించుకోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. తక్కువ ఆదాయంతోనే మంచి పొదుపు, బీమా రక్షణ పొందాలనుకునే వారికి ఒక అద్భుతమైన అవకాశం అందుబాటులో ఉంది. ఈ పథకంలో నెలకు సుమారు 1400 మాత్రమే పొదుపు చేస్తే మెచ్యూరిటీ సమయంలో దాదాపు 25 లక్షల వరకు మొత్తం పొందవచ్చు. చిన్న మొత్తాన్ని క్రమశిక్షణతో సేవ్ చేయడం వల్ల పెద్ద నిధి సృష్టించవచ్చని ఈ పథకం నిరూపిస్తోంది. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో ఈ పథకంలో చేరి 5 లక్షల బీమా మొత్తాన్ని ఎంచుకుంటే, సంవత్సరానికి సుమారు 16300 ప్రీమియం చెల్లించాలి. నెలవారీగా లెక్కిస్తే ఇది దాదాపు 1400 మాత్రమే అవుతుంది. రోజుకు సుమారు 45 నుంచి 46 వరకు ఆదా చేసినట్లే. ఈ విధంగా కొనసాగిస్తే మెచ్యూరిటీ సమయంలో ప్రాథమిక హామీ మొత్తం, బోనస్‌లతో కలిపి సుమారు 25 లక్షల వరకు పొందే అవకాశం ఉంటుంది. ఈ పథకంలో ప్రత్యేకత ఏమిటంటే మెచ్యూరిటీ తర్వాత కూడా బీమా రక్షణ కొనసాగుతుంది. ఒకసారి మెచ్యూరిటీ మొత్తం అందుకున్న తర్వాత కూడా జీవితాంతం 5 లక్షల రక్షణ ఉంటుంది. అంటే ఎంత వయస్సులో అయినా పాలసీదారుడు మరణిస్తే వారి కుటుంబానికి ఈ మొత్తం లభిస్తుంది. పొదుపుతో పాటు కుటుంబ భద్రత కూడా ఈ పథకం అందిస్తుంది.పన్ను మినహాయింపులు కూడా ఈ పథకంలో లభిస్తాయి. చెల్లించే ప్రీమియం పై పన్ను మినహాయింపు పొందవచ్చు. మెచ్యూరిటీ మొత్తం, మరణ ప్రయోజనం కూడా పన్ను లేకుండా లభిస్తుంది. అవసరమైతే రెండు సంవత్సరాల తర్వాత పాలసీపై రుణం తీసుకునే అవకాశం కూడా ఉంటుంది.

18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు ఈ పథకాన్ని పొందవచ్చు. అదనంగా ప్రమాదం, తీవ్రమైన అనారోగ్యం వంటి రక్షణలను కూడా జోడించుకునే అవకాశం ఉంది. చిన్న పొదుపులతో పెద్ద భద్రత, భవిష్యత్ ఆర్థిక స్థిరత్వం పొందాలనుకునే వారికి ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారుతోంది.

## సంచలన నిర్ణయం.. టీసీఎల్ చేతికి సోనీ టీవీలు..!




హైదరాబాద్ 26 జనవరి ,మనగళం : వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ రంగంలో భారీ సంచలనం చోటు చేసుకుంది. సోనీ సంస్థ తన టీవీ వ్యాపారంలో 51 శాతం వాటాను టీసీఎల్ సంస్థకు విక్రయిస్తూ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు సిద్ధమైంది. మిగిలిన 49 శాతం వాటా సోనీ వద్దనే కొనసాగనుంది. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత కొత్త సంస్థ 2027 ఏప్రిల్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించే అవకాశముందని సమాచారం. టెలివిజన్ తయారీ రంగంలో ఖర్చులు పెరగడం, లాభాలు తగ్గిపోవడం వల్ల సోనీ తన దృష్టిని ఇతర లాభదాయక రంగాల వైపు మళ్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపై టీవీల తయారీ, నిర్వహణ బాధ్యతలు ప్రధానంగా టీసీఎల్ చేపట్టనుంది. అయినప్పటికీ సోనీ బ్రాండ్, బ్రావియా బ్రాండ్ కొనసాగుతాయని సంస్థలు స్పష్టం చేశాయి. వినియోగదారులకు కనిపించే పేర్లు మారవు కానీ టెక్నాలజీ అభివృద్ధి, తయారీ వ్యవహారాల్లో టీసీఎల్ కీలక పాత్ర పోషించనుంది.

ఈ భాగస్వామ్యం ద్వారా ప్రపంచ మార్కెట్‌లో తమ బ్రాండ్ బలాన్ని నిలబెట్టుకోవడం, ఖర్చులను నియంత్రించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సోనీ వెల్లడించింది. రెండు సంస్థల సాంకేతిక నైపుణ్యాలను కలిపి వినియోగదారులకు మరింత మెరుగైన వీక్షణ అనుభూతిని అందించాలన్నదే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది.ఇక టీసీఎల్ ఈ జాయింట్ వెంచర్‌లో మెజారిటీ వాటాతో నాయకత్వ బాధ్యతలు నిర్వహించనుంది. భవిష్యత్తులో టీవీ ఉత్పత్తుల సేవలు, కస్టమర్ సపోర్ట్ వ్యవహారాలు కూడా టీసీఎల్ ఆధ్వర్యంలోనే కొనసాగనున్నట్లు సమాచారం. సోనీ టీవీ వ్యాపారం నుంచి పూర్తిగా బయటకు వెళ్లడం లేదు కానీ ప్రత్యక్ష నిర్వహణ బాధ్యతలను టీసీఎల్‌కు అప్పగిస్తున్నట్లు స్పష్టమైంది. ఈ నిర్ణయం ఎలక్ట్రానిక్స్ రంగంలో కొత్త మార్పులకు దారి తీసే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మంగళవారం
27 - 01 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మన శంకర వరప్రసాద్ గారు క్యూట్ జర్నీ..




హైదరాబాద్ 26 జనవరి 2026 ,మనగళం, : మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కిన కుటుంబ మాస్ వినోద చిత్రం మన శంకర వరప్రసాద్ గారు బాక్సాఫీస్ వద్ద ఊహించని స్థాయిలో దూసుకుపోతోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి రోజునుంచే రికార్డు వసూళ్లతో సంచలనం సృష్టిస్తోంది. కుటుంబ ప్రేక్షకుల ఆదరణతో థియేటర్లలో ఇప్పటికీ పండగ వాతావరణం కొనసాగుతోంది. చాలా కాలం తర్వాత చిరంజీవి పూర్తి స్థాయి కుటుంబ కథానాయకుడిగా కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి హాస్యం, మాస్ ఉత్సాహం, భావోద్వేగాలను సమతుల్యంగా మేళవించి కథను నడిపిన తీరు సినిమాకు పెద్ద బలంగా నిలిచింది. చిరంజీవి వింటేజ్ హాస్యం, శక్తివంతమైన సంభాషణలు, ఉత్సాహభరితమైన నృత్యాలు అభిమానులతో పాటు కుటుంబ ప్రేక్షకులను కూడా థియేటర్లకు రప్పించాయి. నయనతార నటన సినిమాకు మరింత బలం చేకూర్చగా, వెంకటేష్ అతిథి పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విడుదలైన వెంటనే వచ్చిన మంచి స్పందన భారీ ఆరంభాలకు కారణమైంది. వాణిజ్య వర్గాల అంచనాల ప్రకారం సుమారు 250 కోట్ల వ్యయంతో రూపొందిన ఈ చిత్రం కేవలం 6 రోజుల్లోనే లాభాల బాట పట్టింది. 14 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 269 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు అంచనా. ఇప్పటికే నిర్మాతలు 350 కోట్ల మార్క్ దాటినట్లు అధికారికంగా వెల్లడించడం అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపింది.

ఇప్పటికే ఈ సినిమా చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తోంది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్రబృందం తాజాగా ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. ఈ వీడియోలో సినిమా ప్రయాణం, తెరవెనుక క్షణాలు, టీమ్ ఆనందం హృద్యంగా చూపించారు. అభిమానులు ఈ వీడియోను విపరీతంగా షేర్ చేస్తూ సోషల్ వేదికలలో ట్రెండ్ చేస్తున్నారు. మొత్తం మీద మన శంకర వరప్రసాద్ గారు విజయం ఇంకా కొనసాగుతుండగా, ఈ క్యూట్ జర్నీ వీడియో ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటోంది.

# కార్తీ ఖైదీ 2 ఆన్ ది వే..




హైదరాబాద్ 26 జనవరి 2026 ,మనగళం, : మూవీ ప్రేమికులతో పాటు కార్తీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఖైదీ 2 సినిమా గురించి అధికారిక సమాచారం బయటకు వచ్చింది. దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల మీడియాతో జరిగిన చిట్ చాట్‌లో ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత ఇచ్చారు. తాను చేయబోయే తదుపరి చిత్రాల క్రమంలో అల్లు అర్జున్‌తో సినిమా పూర్తైన తరువాత ఖైదీ 2ను ప్రారంభిస్తానని తెలిపారు.

గత కొంతకాలంగా ఖైదీ 2 అటకెక్కిందన్న వార్తలు వినిపించగా, వాటికి దర్శకుడు స్పష్టమైన ముగింపు పలికారు. కమల్ హాసన్, రజినీకాంత్‌తో చేయాల్సిన ప్రాజెక్టులు కథాపరమైన కారణాలతో ముందుకు సాగలేదని, అదే సమయంలో కార్తీ ఇతర చిత్రాలకు కమిట్ కావడం వల్ల డేట్స్ సమస్య తలెత్తిందని వెల్లడించారు. ఈ కారణాల వల్ల ఖైదీ 2ను వెంటనే సెట్స్‌పైకి తీసుకురాలేకపోయామని చెప్పారు.

అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ చిత్రం 2027లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని సమాచారం. అలాగే సూర్యతో చేయబోయే స్టాండలోన్ రోలెక్స్ సినిమా కూడా తన లైనప్‌లో ఉందని లోకేశ్ కనగరాజ్ తెలిపారు. ఖైదీ మొదటి భాగం సాధించిన ఘన విజయం నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అప్‌డేట్‌తో కార్తీ అభిమానుల్లో ఆనందం వెల్లివిరిసింది.

# దేవస్థానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




మనగళం శ్రీశైలం : దేవస్థానంలో ఈ రోజు (26.01.2026) 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయ భవనం ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పుష్పమాల అర్పించబడింది. అనంతరం దేవస్థానం రక్షణ సిబ్బంది మరియు దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, హోమ్‌గార్డ్స్ సిబ్బంది పతాక వందనం చేశారు. ఆ తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి వారు శ్రీ యం. శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండావందనాన్ని చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని వివరించారు. తమ ప్రసంగంలో వారు శ్రీశైలమహాక్షేత్ర అభివృద్ధికి దేవస్థానం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించడం, భక్తులకు సౌకర్యాలకల్పన, క్షేత్రాభివృద్ధికి అనే త్రిముఖ వ్యూహంతో దేవస్థానం ముందుకెళ్ళడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నీ ప్రముఖ దేవాలయములలో మౌలిక సదుపాయముల కల్పన,భక్తులకు ఇబ్బంది లేని దర్శనము, త్రాగు నీరు,మెరుగైన పారిశుద్ధ్యం, నాణ్యమైన ప్రసాదముల పంపిణీ మొదలగు అంశాలపై భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్‌ను ×ఎ=ూ పద్ధతి ద్వారా సేకరించి భక్తుల సంతృప్తి స్థాయిని అంచనా వేయడం జరుగుతోందన్నారు. మరోపక్క భక్తులకు అన్ని సేవలూ ఆన్లైన్ లో అందుబాటులో ఉంచడం ద్వారా వారి సమయం వృథా కాకుండా అవసరమైన అన్ని సేవలను పొందుటకు గాను "మనమిత్ర" అనే వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందన్నారు. జప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా దేవస్థానంలో దర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లు మనమిత్ర వాట్సప్ ద్వారా అందుబాటులో ఉంచబడ్డాయని, శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం మరియు అన్నీ ఆర్జితసేవాటికెట్లను ఈ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశాన్ని కల్పించామని పేర్కొన్నారు. దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్ విధానంలో కూడా వీటిని పొందేవీలును కల్పించామని తెలిపారు. ఈ నెల 23వ తేదీన దేవస్థానం దత్తత దేవాలయమైన కొలనుభారతి ఆలయంలో వసంత పంచమి మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు వారు మాట్లాడుతూ రోజురోజుకు క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. భక్తుల రద్దీకనుగుణంగా ఆయా సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పన పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరచడం జరుగుతోందన్నారు. క్షేత్రంలో మరింతగా మౌలికసదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. కాగా ఈ గణతంత్ర దినోత్సవంలో లిక్షితాశ్రీ నృత్యకళా నిలయం, నందికొట్కూరు వారిచే దేశభక్తిగేయాలకు నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కార్యక్రమం చివరలో కళాకారిణి కుమారి లిక్షితాశ్రీని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారు సత్కరించారు.



# ధర్మేంద్ర జీకి స్పెషల్ సెల్యూట్..



హైదరాబాద్ 26 జనవరి 2026 ,మనగళం, : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలకు ఎంపికైన విజేతలకు టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశాడు. భారతీయ సినీ రంగానికి అసమాన సేవలందించిన దిగ్గజ నటుడు దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్ ప్రకటించడంపై ప్రత్యేకంగా సెల్యూట్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ధర్మేంద్ర గారి నటన, వ్యక్తిత్వం తరతరాల అభిమానులకు స్ఫూర్తిగా నిలిచిందని అల్లు అర్జున్ కొనియాడారు.

అలాగే పద్మ భూషణ్‌కు ఎంపికైన మమ్ముట్టికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నటనలోని సహజత్వం, క్రమశిక్షణ, అంకితభావం భారతీయ సినిమాకు గొప్ప ఆస్తి అని అన్నారు. తమ తమ రంగాల్లో అద్భుతమైన గుర్తింపు సాధించి, నాయకత్వ లక్షణాలతో ఎంతోమందిపై ప్రభావం చూపించిన నటుడు మాధవన్‌కు, క్రికెటర్ రోహిత్ శర్మకు అభినందనలు తెలిపారు.

టాలీవుడ్‌లో దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించి విశేష సేవలందించిన రాజేంద్రప్రసాద్, మురళీమోహన్‌లకు పద్మ శ్రీ పురస్కారం లభించడం తెలుగు సినిమాకు గర్వకారణమని అల్లు అర్జున్ ట్వీట్‌లో పేర్కొన్నారు. సినీ రంగానికి వారు చేసిన సేవలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

పద్మ పురస్కారాల ద్వారా దేశానికి సేవ చేసిన ప్రతిభావంతులను గౌరవించడం ఆనందకరమని, ఈ గౌరవాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ తన శుభాకాంక్షలు ఎప్పటికీ ఉంటాయని అల్లు అర్జున్ స్పష్టం చేశారు.


# ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

**– గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ నాయకులు.**




(ఆలూరు మనగళం): ఆలూరు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టులు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ఆలూరు జర్నలిస్ట్ నాయకులు రాజేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తితో నడుచుకోవాలి, మన రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, మన దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు కదుపుతూ సాగుదాం అని పిలుపునిచ్చారు. అనంతరం ఆలూరు నియోజకవర్గ ప్రజలకు, రైతులకు, మరియు అధికారులకు అందరికి గణతంత్ర దినోత్సవ హార్దిక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు రాజేష్, స్వరూప్, శ్రీధర్, సుంకన్న, చంద్ర, మరియు తాలూకా అధ్యక్షులు సురేష్, మండల అధ్యక్షులు వాల్మీకి గోపాల్ కార్యదర్శులు బండారి వీరేష్, జర్నలిస్టులు చంద్రబాబు, అంజి, సబ్జాన్, మల్లిస్వామి, మేకల గోపాల్, బద్రి, రాయలసీమ వీరేష్, రంగస్వామి, డ్యానల్, గుత్తి నాగరాజు, వాల్మీకి వీరేష్, ఎర్రిస్వామి, హనుమేష్, చిన్న, కన్నా, నారాయణ స్వామి, రామ్ మోహన్, కిరణ్, హాలహర్వి బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## భారత క్రికెట్‌కు తీరని లోటు..



ఢిల్లీ 26 జనవరి 2026,మనగళం: భారత క్రికెట్ వికాసానికి అమూల్యమైన సేవలు అందించిన మాజీ క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్ బింద్రా 84 ఏళ్ల వయసులో ఢిల్లీలోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి వార్త తెలియగానే క్రికెట్ వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. భారత క్రికెట్‌ను అంతర్జాతీయ స్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైనదిగా గుర్తింపు పొందింది.

క్రికెట్ ప్రసారాల విషయంలో అప్పట్లో ఉన్న ఏకాధిపత్యాన్ని ప్రశ్నిస్తూ 1994లో సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఇంద్రజిత్, భారత క్రికెట్‌కు కొత్త దిశను చూపించారు. ఆయనకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో దేశంలో క్రికెట్ ప్రసార రంగంలో పోటీ పెరిగి, భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ ప్రసార మార్కెట్‌గా ఎదగడానికి బాటలు వేసింది. ఈ నిర్ణయం క్రికెట్ ఆదాయ వనరులను విస్తరించడంతో పాటు ఆటగాళ్లకు, సంఘాలకు ఆర్థికంగా బలాన్ని చేకూర్చింది.

ఇంద్రజిత్ గొప్ప దార్శనికుడిగా పేరొందారు. వ్యవస్థ నిర్మాణం, పరిపాలనా సంస్కరణలు, ఆటగాళ్లకు అనుకూల వాతావరణం కల్పించడం వంటి అంశాల్లో ఆయన కృషి చిరస్మరణీయం. ఆయన నాయకత్వంలో భారత క్రికెట్ కొత్త స్థాయికి చేరిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆయన మృతిపట్ల క్రికెట్ సంఘాల ప్రతినిధులు, మాజీ ఆటగాళ్లు సంతాపం తెలియజేశారు. ఆయన వారసత్వం భావి తరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

పంజాబ్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా దీర్ఘకాలం సేవలందించిన ఇంద్రజిత్, మొహాలీ స్టేడియం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం ఆ స్టేడియానికి ఆయన పేరును పెట్టడం ద్వారా సంఘం ఆయన సేవలను గౌరవించింది. 1987 ప్రపంచకప్ నిర్వహణలోనూ ఆయన పాత్ర విశేషమైనది. 1993 నుంచి 1996 వరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 2014 తర్వాత క్రికెట్ పరిపాలన నుంచి విరమించిన ఆయన, చివరి వరకు క్రీడాభివృద్ధిపై ఆసక్తితోనే కొనసాగారు. భారత క్రికెట్ ఒక గొప్ప మార్గదర్శిని కోల్పోయిందన్న భావనతో క్రీడా లోకం శోకసంద్రంలో మునిగింది.

## టీమిండియాకు భారీ ఊరట... టీ20 వరల్డ్‌కప్‌కు తిలక్ రెడీ..!

ముంబై 26 జనవరి 2026 ,మనగళం, :గాయం కారణంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌కు దూరమైన యువ బ్యాటర్ తిలక్ వర్మ, రాబోయే టీ20 ప్రపంచకప్ నాటికి పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో అందుబాటులోకి రానున్నాడన్న వార్త టీమిండియాకు భారీ ఊరటనిచ్చింది. తొలి మూడు మ్యాచ్‌లకు దూరమైన తిలక్, చివరి రెండు మ్యాచ్‌లకు కూడా ఆడలేడని ఇప్పటికే స్పష్టమైంది. అయినప్పటికీ మెగా టోర్నీకి అతను సిద్ధమవడం జట్టు యాజమాన్యానికి పెద్ద ఊరటగా మారింది. తాజా నివేదికల ప్రకారం 23 ఏళ్ల హైదరాబాదీ బ్యాటర్ ఫిబ్రవరి 3న ముంబైలో భారత జట్టుతో కలవనున్నాడు. ఫిబ్రవరి 4న నవీ ముంబైలో జరిగే దక్షిణాఫ్రికాతో వార్మప్ మ్యాచ్‌కు ముందే అతను జట్టులో చేరతాడు. అనంతరం ఫిబ్రవరి 7న ముంబైలో అమెరికాతో జరిగే ప్రపంచకప్ తొలి మ్యాచ్‌కు తిలక్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంటాడని జట్టు వర్గాలు అంచనా వేస్తున్నాయి. తిలక్ గైర్హాజరీతో న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికైన శ్రేయస్ అయ్యర్‌ను చివరి రెండు మ్యాచ్‌లకు కూడా కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అదే సమయంలో నంబర్ 3 స్థానంలో ఇషాన్ కిషన్ అద్భుతంగా రాణిస్తూ జట్టు బ్యాటింగ్‌కు బలం చేకూరుస్తున్నాడు. రెండో టీ20లో అతను 32 బంతుల్లో 76 పరుగులు చేసి తన ఫామ్‌ను చాటాడు. ఇప్పటివరకు 40



అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడిన తిలక్ వర్మ, రెండు సెంచరీలు, ఆరు అర్ధశతకాలతో 1,183 పరుగులు సాధించాడు. అతని పునరాగమనం ప్రపంచకప్‌లో భారత జట్టు బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలపరచనుంది.

## జిల్లా ఉత్తమ తహసిల్దార్ గా శ్రీనివాసులు



నందవరం జనవరి 26 మనగళం న్యూస్ : నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ సిరి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ తహసిల్దార్ ప్రశంసా పత్రము, షీల్డ్ ను అందుకున్నారు. ఆయన మండల తహసిల్దార్ గా పనిచేస్తూ అనిత కాలంలోనే అంటే 18 నెలల్లోనే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం ఆయన ప్రజలకు అందించిన సేవలకు నిజంగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ మరియు రెవెన్యూ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాక్ మాజీ క్రికెటర్ అఫ్రిది వక్రబుద్ధి..



ముంబై 26 జనవరి ,మనగళం : పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది మరోసారి తన వక్రబుద్ధిని బయటపెట్టాడు. భారత్‌పై అక్కసును వెల్లగక్కుతూ అనవసర వివాదానికి తెరలేపాడు. టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకున్న అంశాన్ని ఆసరాగా తీసుకుని భారత్‌ను మధ్యలోకి లాగడం తీవ్ర విమర్శలకు దారితీసింది. తాను బాగుపడకపోయినా ఇతరులను చెడుగా చూపించాలనే ధోరణి పాకిస్థాన్‌లో సాధారణంగా కనిపిస్తుందని క్రీడాభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.

భద్రతా కారణాలు చెబుతూ బంగ్లాదేశ్ భారత్‌లో మ్యాచ్‌లు ఆడేందుకు నిరాకరించడంతో, ఆ స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం ఇవ్వడాన్ని అఫ్రిది తప్పుబట్టాడు. గతంలో భద్రత పేరుతో పాకిస్థాన్‌లో భారత్ పర్యటించలేదని గుర్తు చేస్తూ, అప్పట్లో అంగీకరించిన నిర్ణయాన్ని ఇప్పుడు బంగ్లాదేశ్ విషయంలో పాటించలేదని ఆరోపించాడు. ఈ వ్యాఖ్యలతో అఫ్రిది మరోసారి భారత్‌పై తన ద్వేషాన్ని బయటపెట్టినట్టయ్యింది.

ఈ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. భారత్‌ను అనవసరంగా వివాదంలోకి లాగుతున్నాడని నెటిజన్లు మండిపడుతున్నారు. బంగ్లాదేశ్‌కు జరిగిన ఆర్థిక నష్టానికి పాకిస్థాన్ బాధ్యత వహిస్తుందా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. చెడు సావాసం వల్లే బంగ్లాదేశ్‌కు ఈ పరిస్థితి వచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రపంచకప్‌లో పాల్గొనాల్సిన అంశంపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుతో అంతర్జాతీయ క్రికెట్ మండలి పలుమార్లు చర్చలు జరిపింది. ప్రత్యక్ష సమావేశాలు, వీడియో సమావేశాల ద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నించినప్పటికీ బంగ్లాదేశ్ మొండివైఖరి వీడకపోవడంతో చివరకు స్కాట్లాండ్‌కు అవకాశం ఇచ్చింది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక వేదికగా ప్రపంచకప్ జరగనుంది.

## సంజూ శాంసన్ అలా ఆడాలనుకుంటున్నాడు.. కానీ.. రహానే హెచ్చరిక..!

ముంబై 26 జనవరి 2026 ,మనగళం: న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంపై భారత మాజీ టెస్ట్ జట్టు కెప్టెన్ అజింక్య రహానే కీలక వ్యాఖ్యలు చేశాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 16 పరుగులే చేయగలిగిన సంజూ, గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో డకౌట్ కావడం అభిమానులను నిరాశపరిచింది. ఈ నేపథ్యంలో సంజూ ఆటతీరుపై రహానే స్పందిస్తూ, అతడికి జట్టు మేనేజ్‌మెంట్ నుంచి స్పష్టమైన భరోసా అవసరమని అభిప్రాయపడ్డాడు.

అభిషేక్ శర్మ వేగంగా పరుగులు చేస్తుండటంతో, తాను కూడా అదే విధంగా ఆడాలని సంజూ ప్రయత్నిస్తున్నాడని రహానే పేర్కొన్నాడు. దీంతో అతడు అనవసర ఒత్తిడికి లోనవుతున్నాడని తెలిపారు. సంజూ తన సహజ శైలిలో ఆడితేనే మంచి ఫలితాలు వస్తాయని, ఇతరులను అనుకరించే ప్రయత్నం చేయవద్దని సూచించాడు.

ప్రపంచకప్ జట్టులో తన స్థానం సురక్షితమే అన్న నమ్మకం సంజూకు అవసరమని రహానే స్పష్టం చేశాడు. కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సంజూకు పూర్తి భరోసా ఇవ్వాలని సూచించాడు. జట్టులో తన స్థానం ప్రమాదంలో లేదన్న నమ్మకం కలిగితే సంజూ మరింత స్వేచ్ఛగా ఆడగలడని అభిప్రాయపడ్డాడు.



ఇక మరోవైపు ఇషాన్ కిషన్ నుంచి గట్టి పోటీ ఎదురవుతుండటంతో సంజూ మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని కూడా రహానే పేర్కొన్నాడు. ఈ సమయంలో జట్టు మేనేజ్‌మెంట్ అండగా నిలిస్తే సంజూ మళ్లీ తన అసలైన ఫామ్‌ను తిరిగి పొందే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆటగాళ్లకు షాక్ ఇచ్చిన బంగ్లా క్రికెట్ బోర్డు..

ముంబై 26 జనవరి ,మనగళం:: బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకుంటున్న వరుస నిర్ణయాలు ఆ దేశ క్రికెట్‌ను తీవ్ర గందరగోళంలోకి నెట్టేశాయి. ఇప్పటికే 2026 టీ ఇరవై ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి తప్పించిన నేపథ్యంలో, కొన్ని గంటల్లోనే బోర్డు మరో వివాదాస్పద నిర్ణయం తీసుకోవడం కలకలం రేపింది. ఆటగాళ్ల నిరసనకు కారణమైన ఆర్థిక విభాగం అధిపతి నజ్ముల్ ఇస్లాంను మళ్లీ అదే పదవిలో కొనసాగించడమే ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలతోనే ఈ సంక్షోభం మొదలైంది.

మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌ను భారత ఏజెంట్ అంటూ నజ్ముల్ ఇస్లాం ఆరోపించడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. అంతేకాకుండా ప్రపంచకప్ నుంచి వైదొలిగితే ఆటగాళ్లకు నష్టపరిహారం ఇవ్వాల్సిన అవసరం లేదని, సరిగా ఆడనప్పుడు వారి నుంచి డబ్బులు వెనక్కి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. దీంతో మహ్మద్ మిథున్, నజ్ముల్ హొస్సేన్ శాంటో, మెహిదీ హసన్ మిరాజ్ నాయకత్వంలో ఆటగాళ్లు బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌ను బహిష్కరించారు. ఆటగాళ్ల నిరసనతో ప్రసార ఆదాయం దెబ్బతింటుందన్న ఆందోళనతో బోర్డు తొలుత వెనక్కి తగ్గింది. నజ్ముల్‌ను ఆర్థిక విభాగం పదవి నుంచి తొలగించి కారణాలు చెప్పాలంటూ నోటీసు ఇచ్చింది. దీంతో న్యాయం జరిగిందని భావించిన ఆటగాళ్లు నిరసన విరమించి మళ్లీ మైదానంలోకి దిగారు.




Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.